కష్టాల్లో ఐటీ పరిశ్రమ

వృద్ధి అవకాశాలు అంతంతమాత్రమే • అమెరికా ఆర్థిక పరిస్థితుల ప్రభావం
వెంటాడుతున్న టారిఫ్ భయాలు • వ్యయ నియంత్రణ దిశగా క్లయింట్లు
దేశీయ సంస్థల లాభాలకు గండి • ప్రతికూలంగా అంతర్జాతీయ మార్కెట్

బెంగళూరు, మార్చి 22: భారతీయ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) కంపెనీలకు వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) కష్టాలేనన్న అభిప్రాయాలు పరిశ్రమ విశ్లేషకుల నుంచి గట్టిగా వినిపిస్తున్నాయి. నిజానికి ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా పేలవమైన ప్రదర్శనను ఇచ్చిన రంగాల్లో ఐటీ రంగం కూడా ఒకటిగా ఉన్నది. ఈ క్రమం లో ఇండస్ట్రీ అనలిస్టుల అంచనాలు మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకుంటుండగా, ప్రపంచం లోనే అతిపెద్ద ఐటీ సేవల సంస్థ యాక్సెంచర్ త్రైమా సిక నివేదిక కూడా ఆ అంచనాలకు బలం చేకూరుస్తు న్నది. తాజాగా విడుదలైన ఈ రిపోర్టులో ఐటీ కంపె నీల కష్టమర్లు వ్యయ నియంత్రణ దిశగా వెళ్తున్నారని, దీంతో ముమ్ముందు ఐటీ ప్రాజెక్టులకు డిమాండ్ అంతంతేనని యాక్సెంచర్ పేర్కొన్నది మరి.

అమెరికాలో ఆగమాగం

ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పెద్దన్నగా భావించే అగ్ర రాజ్యం అమెరికాలో ఇప్పుడు గందరగోళ పరిస్థితులే నెలకొన్నాయి. ఎన్నో అంచనాల నడుమ అధ్యక్ష పీఠం ఎక్కిన డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణ యాలే ఇందుకు కారణమన్న అభిప్రాయాలు అంతటా వినిపిస్తుండటం గమనార్హం. ఆయా దేశా లపై ప్రతీకార సుంకాలకు పట్టుబడుతున్న ట్రంప్.. అందుకు డెడ్‌లైన్ కూడా పెట్టుకున్నారు. వచ్చే నెల నుంచి భారత్, చైనాసహా ఐరోపా, ఇతర దేశాలపై అధిక సుంకాలుంటాయని ఇప్పటికే తేగేసి చెప్పిన విషయం తెలిసిందే. కానీ ఇది అమెరికా జీడీపీలో మందగమనానికి దారితీస్తున్నది. ట్రంప్ చర్యలతో అమెరికాలోకి దిగుమతయ్యే వస్తూత్పత్తుల ధరలు పెరుగుతాయన్న గుబులు అక్కడివారిలో పట్టుకు న్నది. ఈ పరిణామం మార్కెట్‌లో కొనుగోలు శక్తిని బలహీనపరుస్తుండగా.. కంపెనీల పెట్టుబడులు, ఖర్చులనూ పునరాలోచనలో పడేస్తున్నది. భారతీయ ఐటీ కంపెనీల ఆదాయంలో మెజారిటీ వాటా అమె రికా మార్కెట్ నుంచే వస్తుందన్న సంగతి విదితమే. దీంతో అక్కడి క్లయింట్లు తమ బడ్జెట్‌ను తగ్గిస్తుం డటం.. ఇండియన్ ఐటీ సంస్థల కొత్త ప్రాజెక్టులను దెబ్బతీస్తున్నది. యాక్సెంచర్ తాజా నివేదికలోనూ ఇవే సంకేతాలున్నాయి.

కొలువులకు కోతలు

ఆదాయానికి తగ్గట్టు ఐటీ కంపెనీలు తమ ఖర్చు లనూ తగ్గించుకునే పనిలో పడుతున్నాయి. ఇప్పటికే కొత్త నియామకాల విషయంలో ఆచితూచి అడుగు లేస్తున్న ఆయా సంస్థలు.. అమెరికా, ఐరోపా మార్కె ట్లలో వ్యాపారం తగ్గిపోతే ఉన్న ఉద్యోగులనూ తొల గించేస్తాయన్న అంచనాలు ఇప్పుడు బయలుదేరుతు న్నాయి. ఈ ఏడాదిలో భారతీయ ఐటీ సూచీ 15.3 శాతం పడిపోవడం కూడా పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నది. 2022 జూన్ నుంచి ఇదే అత్యంత ప్రతి కూల త్రైమాసికమని ఇండస్ట్రీ వర్గాలు పేర్కొంటు న్నాయి. ఇక టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్ వంటి అగ్రశ్రేణి కంపెనీలపై అమెరికా పరిణా మాల ప్రభావం ఎక్కువగా ఉంటున్నది. అమెరికా వీసా నిబంధనల కఠినతరం కూడా ఐటీ ఉద్యోగు లను ఇబ్బంది పెడుతున్నది. బలపడుతున్న రూపీ కూడా ఐటీ లాభాలకు గండి కొడుతున్నది. మొత్తా నికి వచ్చే ఏడాది కాలం ఐటీ సంస్థలకు గడ్డు కాలమేననిపిస్తున్నది.

ఐటీ రంగంలో మందగమనం ఛాయలు?

నెమ్మదించిన రికవరీ, మితంగానే వృద్ధి
- గతకొంత కాలంగా పరిమితంగానే వృద్ధిరేటు ఉంటోందంటున్న పరిశ్రమ విశ్లేషకులు
- స్థూల ఆర్థిక వ్యవస్థలోని సవాళ్లతో క్రమేణా మందగిస్తున్న ఐటీ రంగ కార్యకలాపాలు

అయోమయంలో ఐటీ కంపెనీలు
- ఐటీ సంస్థలు ప్రకటిస్తున్న వృద్ధి అవకాశాల్లో పెరుగుతున్న వ్యత్యాసాలు
- స్వల్పకాలిక వృద్ధి అంచనాల్లోనూ పరివర్తనలు

స్టాక్ మార్కెట్ ప్రభావం
- ఐటీ షేర్లలో 6-18 శాతం దిద్దుబాటు
- వృద్ధి అంచనాలతో అమ్మకాల ఒత్తిడిలో ఐటీ షేర్లు
- వేగంగా పెట్టుబడుల ఉపసంహరణలకు దిగుతున్న మదుపరులు
- విదేశీ మదుపరులూ ఐటీ కంపెనీలకు దూరం

అమెరికా ఆర్థిక వ్యవస్థపై ఆందోళనలు
- భారతీయ ఐటీకున్న డిమాండ్‌ను ప్రభావితం చేస్తున్న అమెరికా జీడీపీ పతనం
- డాలర్‌తో పోల్చితే బలపడుతున్న రూపాయి మారకం విలువ వల్ల పడిపోతున్న లాభాలు
- క్షీణిస్తున్న అమెరికా పదేండ్ల బాండ్ ఈల్డ్స్
- అంచనాలకు మించి ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్ల కోతలతో దెబ్బే

వచ్చే ఏడాది మార్చిదాకా నిరాశే
- వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను వృద్ధి అంచనా 4.5 శాతమే
- 2026-27లో 6 శాతం వృద్ధికి అవకాశాలు



హైదరాబాద్‌లో సెరా యూనిట్

రూ.300 కోట్లతో ఏర్పాటు చేస్తున్న సంస్థ

హైదరాబాద్, మార్చి 22(నమస్తే తెలంగాణ): తైవాన్‌కు చెందిన సెరా నెట్‌వర్క్స్ మరో భాగస్వామితో కలిసి హైదరాబాద్‌కు సమీపంలో కొంగరకలాన్ వద్ద నెలకొ ల్పిన ఈ-సిటీలో భారీ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల తయారీ యూనిట్‌ను నెలకొల్పడానికి ముందుకొచ్చింది. రూ.300 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయతలపెట్టిన ఈ యూని ట్‌తో 2 వేల మందికి పైగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. రాష్ట్ర ఐటీ, పరిశ్ర మల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచనలకు అనుగుణంగా ప్రస్తుతం తైవా న్‌లో పర్యటనలో ఉన్న అధికారుల బృందం ఈ యూనిట్ ఏర్పాటుపై అవగాహన ఒప్పందం కుదిరింది. టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో తైవాన్ వెళ్లిన అధికారులతో సెరా నెట్‌వర్క్స్, హైదరాబాద్‌కు చెందిన రిసొల్యూట్ అప్లయెన్సెస్ తొలుత భాగస్వామ్య ఒప్పందం చేసుకున్నాయి. ఈ రెండు సంస్థలు ఈ -సిటీలో ప్రభుత్వం కేటాయించిన 10 ఎకరాల్లో అత్యాధునిక డాటా సెంటర్ స్విచ్చులు, 5జీ టెక్నాలజీకి సంబంధించిన పరికరాలతో పాటు, ఇతర ఎలక్ట్రానిక్ విడిభాగాలను ఉత్పత్తి చేయనున్నాయి.



మార్కెట్లోకి నయా వెస్పా

గరిష్ఠ ధర రూ.1.96 లక్షలు

ముంబై, మార్చి 22: ఇటలీకి చెందిన ఐకానిక్ బ్రాండ్ వెస్పా.. ప్రత్యేక ఎడిషన్‌గా పలు మాడళ్లను విడుదల చేసింది. వెస్పా టెక్, వెస్పా ఎస్ టెక్‌లను అందుబాటు లోకి తీసుకొచ్చింది. 125 సీసీ, 150 సీసీ సామర్థ్యంతో లభించ నున్న వెస్పా స్కూటర్ ప్రారంభ ధర రూ.1,32,915గాను, అలాగే వెస్పా ఎస్ మాడల్ ధర రూ.1,36,791, అలాగే వెస్పా టెక్ మాడల్ ధర రూ.1,92,718గా నిర్ణయించింది. ఈ ధరలు హైదరాబాద్ షోరూంనకు సంబంధించినవి. టీఎఫ్‌టీ స్మార్ట్ డ్యాష్, బ్లూటూత్ ఇంటిగ్రేషన్, నావిగేషన్, ఇంటిగ్రేటెడ్ నావిగేషన్, టీఎ ఫ్‌టీ డిస్‌ప్లే వంటి ఫీచర్స్‌తో తీర్చిదిద్దింది. ఈ సందర్భంగా పియాజియో వెహికల్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అజయ్ రఘువంశీ మాట్లాడుతూ.. రాష్ట్రంలో లగ్జరీ వాహనాలకు డిమాండ్ అధికంగా ఉన్నదని, ఈ క్రమంలోనే 2025 ఏడాదిలో వెస్పా పోర్ట్‌ఫోలియో మరిన్ని మాడళ్లను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు.

కిలో బంగారం=విమానం?

2040 నాటికి ధరలపై నిపుణుల అంచనాలు

న్యూఢిల్లీ, మార్చి 22: కిలో బంగారం ఉంటే ఓ ప్రైవేట్ జెట్‌నే సొంతం చేసు కోవచ్చా? అంటే అవుననే చెప్పున్నారు మార్కెట్ నిపుణులు. అప్పుడు.. ఇప్పుడు.. ఎప్పుడూ 'గోల్డ్ ఈజ్ ఎవర్‌గ్రీన్' అనే అంటున్నారు మరి. కాలం గడుస్తున్నకొద్దీ కనకం ఏ రీతిలో మెరిసిపోయిందో లెక్కలతోసహా గుర్తుచేస్తున్నారు. ఈ క్రమం లోనే 1990లో కిలో పసిడి ధర.. మారుతీ 800కు సమానమని, అలాగే 2000లో మారుతీ ఎస్టీమ్, 2005లో ఇన్నోవా, 2010లో ఫార్చునర్ రేట్లకు సమానంగా పెరిగిందని వివరిస్తున్నారు. ఇక 2019లో కేజీ పుత్తడికి వెచ్చించే సొమ్ముతో బీఎండబ్ల్యూ ఎక్స్1ను సొంతం చేసుకోవచ్చున్న ఎక్స్‌పర్ట్స్.. 2040కల్లా ఏకంగా ఓ ప్రైవేట్ జెట్‌ను కొన్నా ఆశ్చర్యపోనక్కర్లేదని అంచనా వేస్తుండటం గమనార్హం. అంటే మరో 15 ఏండ్లలో కిలో బంగారం ధర భార త్‌లో రూ.20 కోట్లపైనేనని, తులం రూ.20 లక్షలమీదేనని చెప్పకనే చెప్పున్నారు.

ఫ్యూచర్ మార్కెట్‌లో..

అంతర్జాతీయంగా గోల్డ్ ఫ్యూచర్స్ మార్కెట్‌లో